# ఉద్యమ నేతకు ఘన నివాళి

- బీఆర్ఎస్వీ నాయకుడు మల్లిఖార్జున్ పాడెమోసిన విప్ సుమన్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్
- కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం



నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

కోటపల్లి, అక్టోబర్ 4 : తెలంగాణ ఉద్యమ నేత, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు ఎరినాగుల మల్లికార్జున్ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయన స్వగ్రామమైన కోటపల్లి మండలం లింగన్నపేటలో బుధవారం ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్, బీఆర్ఎస్ నేతలు ఘన నివాళులర్పించా రు. మల్లిఖార్జున్ మరణ వార్త తెలుసుకున్న ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు. మల్లికార్జున్ తండ్రి, బీఆర్ఎస్ కో టపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ఎరినాగుల ఓదెలు, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**పాడె మోసిన విప్, మాజీ ఎమ్మెల్సీ**

మల్లికార్జున్ అంతిమ యాత్రలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్ పాల్గొని పాడె మోశారు. బీఆర్ఎస్ పార్టీకి సైనికుడిలాగా పనిచేసిన ఎరినాగుల మల్లికార్జున్ అంత్యక్రియలు ముగిసేవరకూ అక్కడే ఉండి నివాళులర్పించారు. విద్యార్థి దశ నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేసిన మల్లికార్జున్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, పీఏసీఎస్ చైర్మన్ సాంబా గౌడ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, స్థానిక సర్పంచ్ దాగామ రాజు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని సింగరేణి కార్మికుడి మృతి

జైపూర్, అక్టోబర్ 4: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం రాజీవ్ రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఆగి ఉన్న లారీని ఢీకొని సింగరేణి కార్మికుడు చిలుముల అజయ్ (24) అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్కే6, కొత్త రోడ్ హనుమాన్ నగర్‌లో నివాసముండే అజయ్ సోమవారం రామగుండం డివిజన్‌లోని ఆర్జీ2కు రెండవ షిప్టు విధులకు వెళ్లాడు. రెండో షిప్టు విధులు ముగించుకొని రాత్రి ఒంటి గంట సమయంలో ఇంటికి వెళ్తుండగా రాజీవ్ రహదారిపై టేకుమట్ల క్రాస్ సమీపంలో పార్కింగ్ లైట్లు వేయకుండా ఆగి ఉన్న లారీని ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు తల్లి చిలుముల ఓదమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ‘సీజనల్’పై అప్రమత్తంగా ఉండాలి

- ఉట్నూర్ ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్
- లింగాపూర్, సిర్పూర్‌ర(యు) మండలాల్లో పర్యటన



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న పీవో

లింగాపూర్,అక్టోబర్ 4: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. మండలంలోని చోర్‌పల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి జిల్లా అడిషనల్ డీఎంఅండ్ హెచ్‌వో కుమ్రం బాలుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అంటు వ్యాధులతో పాటు ఆయా రకాల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు స్ప్రే చేపట్టాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరంలో 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎన్‌జీవోల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆడ వెంకటేశ్, ప్రోగ్రాం అధికారి జైవంత్, హెచ్ఈవో తులసీదాస్, తదితరులు పాల్గొన్నారు.

**విద్య తోనే ఉజ్వల భవిష్యత్**

సిర్పూర్(యు) అక్టోబరు 4 : మండలంలో ని కొహినూర్(కే) ఆశ్రమోన్నత బాలికల పాఠశాల, ఐకేపీ కార్యాలయాలను బుధవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ తనిఖీ చేశారు. పాఠశాలల్లో సమస్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యారినులకు కాసేపు బోధించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూనె తయారీ యంత్రాలను పరిశీలించారు. దేవ్ సింగ్, హెచ్ఎం ధారాసోసింగ్, ఐకేపీ ఏపీఎం వెంకటరెడ్డి, సీసీలు కుడ్మెత రాధాబాయి, భిక్కులాల్ తదితరులున్నారు.



క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి

# విద్యతో పాటు క్రీడల్లో ఆసక్తి చూపాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి

జైనూర్, అక్టోబర్ 4: విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని విద్యార్థులు, యువతకు జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి సూచించారు. జైనూర్‌లో బుధవారం యువకులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను ఆమె పంపిణీ చేశారు. మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. అనంతరం చైర్ పర్సన్ కోవ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నదన్నారు. ప్రతి యేడు లాగే ఈ సారి కూడా ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని చెప్పారు. ఎంపీపీ కుమ్ర తిరుమలావిశ్వనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, బీఅర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా ఖాన్,ఏపీఎం సుజాత, ఎంపీడీవో ప్రభుదయ, ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఫాక్స్ చైర్మన్ కోడప హన్ను పటేల్, సర్పంచ్ల సంఘం మండలాధ్యక్షుడు మడవి భీంరావ్, కార్యదర్శి మెస్రం రాహుల్, సర్పంచ్ మెస్రం పార్వతీలక్ష్మణ్, తహసీల్దార్ సమీర్ అహ్మద్, ఆర్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

లింగాపూర్, అక్టోబర్ 4: తెలంగాణ మలిదశ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకమని జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. సర్పంచ్ రాథోడ్ సుమలత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, వైస్ ఎంపీపీ అడె ఆత్మరాం, జడ్పీటీసీ అడె రక్కాబాయి, ఎంపీడీవో ప్రసాద్, ఏపీఎం సదానందం, ఎంపీటీసీ సలాం,మండల సోషల్ మీడియా కన్వీనర్ రాహుల్, పాల్గొన్నారు.

# నెరవేరిన కల

- చెన్నూర్ రెవెన్యూ డివిజన్, అస్నాద్, పారుపల్లి మండలాల ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఫలించిన ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషి
- సర్వత్రా హర్షాతిరేకాలు

చెన్నూర్/కోటపల్లి, అక్టోబర్ 4: ఎట్టకేలకు చెన్నూర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఎప్పటి నుంచో ప్రజలు కోరుకుంటున్న చెన్నూర్ రెవెన్యూ డివిజన్‌తో పాటు అస్నాద్, పారుపల్లి మండలాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషి ఫలించింది. రెండు రోజుల క్రితం చెన్నూర్ రెవెన్యూ డివిజన్‌తో పాటు అస్నాద్, పారుపల్లి మండలాలను ఏర్పాటు చేయాలని మందమర్రి పర్యటనలో రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విప్ బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. ఆయన రెండు రోజల క్రితం హామీ ఇచ్చినట్లుగా నే ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చెన్నూర్ రె వెన్యూ డివిజన్, అస్నాద్, పారుపల్లి మండలాల ఏర్పాటు పై ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉత్తర్వులు జా రీ చేయడంతో గత ఎన్నికల్లో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చినట్లైయింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 10వ ఎన్ఎల్ ఈపీసీకి ఇద్దరి ఎంపిక

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 4: పదో జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలు, ప్రాజెక్టు పోటీల(ఎన్ఎల్ఈపీసీ)కు జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులను ప్రోత్సహించేందుకు, వారిలో సృజనాత్మకత, వినూత్న ఆలోచనల సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యంగా డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ), నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్(ఎన్ఐఎఫ్)– ఇండియా ఆధ్వర్యంలో ‘ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ సర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్(ఇన్‌స్పైర్)’ అవార్డ్స్ – ‘మిలియన్ మైండ్స్ అగ్మెంటింగ్ నేషనల్ అస్పిరేషన్స్ అండ్ నాలెడ్జ్’(మనక్) కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

ఈ ఏడాది జనవరిలో నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రదర్శన, ప్రాజెక్ట్స్ పోటీల్లో జిల్లాకు చెందిన అన్నారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి జుమ్మిడి మణిప్రసాద్(గైడ్ టీచర్ సురేందర్), లక్షెట్టిపేట గుడ్‌షెఫర్డ్ హైస్కూల్ విద్యార్థి కందుల కుశీంద్ర వర్మ(గైడ్ టీచర్ రమేశ్) ప్రతిభ చూపి ఎంపికయ్యారు.

# నేటి నుంచి ఎస్ఏ-1 పరీక్షలు

- ఆరు బ్యాచ్‌లుగా నిర్వహణ
- సిద్ధం చేసిన అధికారులు
- రాయనున్న 99,132 మంది విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 4 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల ఐదవ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఎస్ఏ–1 పరీక్షలు జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తయిన సిలబస్ ఆధారంగా ‘డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు’ (డీసీఈబీ) ప్రశ్న పత్రాలను రూపొందించింది. మండల కేంద్రాలకు చేరిన ప్రశ్న పత్రాలను ఎంఈవోలు ఆయా పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ నెల 30వ తేదీన ఫలితాల ప్రకటన, 31న ఫలితాల వివరాలు నమోదు, నవంబర్ ఒకటవ తేదీన విద్యార్థులకు కార్డులు తల్లిదండ్రుల సమక్షంలో అందజేయనున్నారు.

**జిల్లాలో 99,132 మంది విద్యార్థులు**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి చదువుతున్న 99,132 మంది విద్యార్థులు బ్యాచ్‌లుగా ఎస్ఏ–1 పరీక్ష రాయనున్నారు. జిల్లాలో 714 ప్రభుత్వ పాఠశాలల్లోని 33,039 మంది విద్యార్థులు, ఐదు మోడల్ స్కూళ్లలో 2,083 మంది, 18 కేజీబీవీల్లో 3,176 మంది, తొమ్మిది సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 4,084 మంది, 74 ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 2,486 మంది, ఏడు ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్‌ల్లో 2,729 మంది, 14 ఎయిడెడ్ పాఠశాలల్లో 1,183 మంది, నాలుగు మదరసాలతో పాటు యూఆర్ఎస్‌లలో 765 మంది, 230 ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 49,587 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-AII

NAME CHANGED

★I, MUTHEM PRABHAKAR (Old name), R/o.Q.No. ND 2639, Nagarjuna Colony, Naspur, Mancherial Dist., T.S., have changed my Surname as MUTHYAM PRABHAKAR (New Name) S/o. PANCHAKSHARAIAH.
NTK-316032

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677